కార్మికులపై ఫైన్లు విధించడం మానుకోవాలి

విశాలాంధ్ర - కాకినాడ : కాకినాడ నగరంలో ఈ మధ్యకాలంలో డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో అధిక కేసులు కార్మికులపై బనాయిస్తున్నారని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్ ఆవేదన వ్యక్తం చేశారు. మద్యంపై కార్మికులు పడుతున్న ఇబ్బందులను ఒక ప్రకటనలో తెలియజేశారు. రోజువారి కూలీ చేస్తున్న ప్రభుదాస్‌పై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో పదివేల రూపాయలు ఫైన్ విధించారని, రాష్ట్ర ప్రభుత్వం మద్యం అమ్మకాలు చేస్తూనే తాగిన వారిపై ఫైన్లు రూపంలో అధిక సంఖ్యలో వేలాది రూపాయలు వసూలు చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వం మద్యపాన నిషేధం చేస్తామంటూ విచ్చలవిడిగా బార్లు కూడా పర్మిషన్ ఇచ్చిందని, మద్యం షాపుల సమయాలు కూడా పెంచుకుందని, కాకినాడలో భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికులు, పోర్ట్, సామాన్య ప్రజలు తదితర రంగాల్లో అసంఘటిత రంగ కార్మికులు ఎక్కువగా పనిచేస్తున్నారని, వారి జీవనోపాధి రెక్క ఆడితేనే కానీ, డొక్క నిండని పరిస్థితి అని, అలాంటి కార్మికులపై ఈ మధ్యకాలంలో కాకినాడలో రోజువారి కూలీ 500 లేదా 600 రూపాయలతో కుటుంబాన్ని పోషించుకున్న వారిపై ఒక్కసారిగా పదివేల రూపాయలు ఫైన్ కట్టాలని, కేసులు నమోదు చేస్తూ వారిపై భారం మోపుతున్నారని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ప్రజలకు ముఖ్యమంత్రి ఇచ్చిన మద్యపాన నిషేధం హామీని పూర్తిస్థాయిలో అమలు చేసి మద్యం షాపులు ఎత్తివేయాలని, అమాయకులైన కార్మికులపై కేసులు నమోదు చేసి వేలల్లో ఫైన్లు విధించడం మానుకోవాలని ప్రసాద్ డిమాండ్ చేశారు.

తల్లడిల్లిన తల్లి ప్రేమ

- డ్రైనేజీలకు స్లాబ్‌లు లేక ప్రమాదాలు
- హైవే అధికారుల నిర్లక్ష్యం

విశాలాంధ్ర - జగ్గంపేట : తల్లి ప్రేమ తల్లడిల్లింది. తన పిల్ల ప్రమాదంలో పడింది అని ఆందోళన చెందింది. తన పిల్లను ఎవరూ రక్షిస్తారని ఎదురుచూసింది. ఆ దగ్గరలో ఉన్న పంచాయతీ కార్మికు లను పిలుచుకువచ్చింది. ఇంతకీ ప్రమాదంలో పడింది, కార్మికులను పిలిచింది ఎవరంటే.... జగ్గంపేట సర్వీస్ రోడ్ హెచ్‌పి పెట్రోల్ బంక్ ప్రక్కన హైవే డ్రైనేజీలో ఆవు దూడ పడిపోయింది. ఆవు దూడ ఎప్పుడు పడిందో, ఎక్కడ ఉందో ఎవరికీ తెలియదు కానీ ఆ ఆవుదూడ తల్లి పిల్లకోసం అరుస్తూ కాపాడేందుకు ఎవరు వస్తారా అన్నట్టు ఎదురుచూపులు చూసింది. ఆ తరుణంలో జగ్గంపేట పంచాయతీ సిబ్బంది రోడ్లు శుభ్రపరుస్తూ ఆ సమీపంలోకి వచ్చారు. అంతే ఆ తల్లి ఆవు పంచాయతీ వారి దగ్గరికి వచ్చి అరుస్తూ దీనంగా చూసింది. అది గమనించిన పంచాయతీ కార్మికులు ఆవును వెంబడించి వెళ్లి చూడగా ఆవు దూడ డ్రైనేజీలో ఉన్నట్టుగా అరుపులు వినిపిస్తున్నాయి. దీంతో వారు డ్రైనేజీ పై ఉన్న సిమ్మెంటు స్లాబ్‌లను తొలగించి చూడగా కొద్ది దూరంలో ఆవు దూడ డ్రైనేజీలో చిక్కుకొని ఉంది. దీంతో వారు తీవ్రంగా శ్రమించి ఆవు దూడను సురక్షితంగా బయటకు తీశారు. పంచాయతీ సిబ్బంది సేవలను పలువురు అభినందించారు. ఇదంతా హైవే అధికారులు, పనులు చేసే కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్లే జరిగిందని పలువురు విమర్శిస్తున్నారు.

టీటీడీ ఛైర్మన్‌కు దుర్గ అభినందనలు

విశాలాంధ్ర - అమలాపురం : టీటీడీ చైర్మన్‌గా నియమితులైన భూమన కరుణాకర్ రెడ్డిని ఎస్వీబీసీ అడ్వైజర్ అడపా దుర్గ ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసారు. మరోసారి చైర్మన్‌గా భూమన నియామకం పట్ల ఆయనను కలిసి శు భాకాంక్షలు తెలిపారు. గతంలో ఉన్న అనుభవంతో శ్రీవారి భక్తులకు మరింత మెరుగైన సేవలు అందించేలా కృషి చేయాలని, టీటీడీకి, ప్రభుత్వానికి ప్రతిష్ట తీసుకొచ్చే విధంగా మీ హయాంలో కృషి జరగాలని ఈసందర్భంగా భూమనకు విజ్ఞప్తి చేసారు. ఎస్వీబీసి పురోగతికి సమిష్టికృషితో పనిచేద్దామని, భక్తులకు మెరుగైన సేవలు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సూచనలతో పనిచేస్తానని భూమన అన్నారు. దుర్గ అమ్మవారి తీర్థప్రసాదాలను, శేష వస్త్రాలను దుర్గ భూమనకు అందజేసి సత్కరించారు.

చంద్రబాబుపై కేసు నమోదు దారుణం

విశాలాంధ్ర - కొత్తపేట : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు, తెలుగు దేశం పార్టీ నాయకులపై అక్రమ కేసులు పెట్టడంపై అంబేద్కర్ కోనసీమ జిల్లా టిడిపి అధ్యక్షు రాలు రెడ్డి అనంత కుమారి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆమె గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈనెల 4వ తేదీన పుంగనూరు నియోజకవర్గంలో చంద్రబాబు నాయుడు పర్యటనను వైసీపీ గుండాలు అడ్డుకోవడం, దానికి పోలీసుల వత్తాసు పలకడం, మంత్రి పెద్దిరెడ్డి అనుచరులు దాడికి పాల్పడే ప్రయత్నం చేయడం దారుణం అన్నారు. చంద్రబాబు ఎ1గా, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు ఎ2గా, ఇతర తెదేపా నేతలపై 307 హత్యాయత్నంగా కేసు నమోదు చేయడమే కాకుండా అనేక సెక్షన్ల కింద కేసులు నమోదు చేయడం పై ఆమె మండిపడ్డారు.

కొత్తపేటలో చిరంజీవి అభిమానుల ఆందోళన

విశాలాంధ్ర - కొత్తపేట : మెగాస్టార్ చిరంజీవి జోలికి వస్తే ఊరుకునేది లేదని ఆయన అభిమానులు హెచ్చ రించారు. గురువారం కొత్తపేటలో చిరంజీవి అభిమానులు వైసిపి ఎమ్మెల్యే కొడాలి నాని ఇటీవల మెగాస్టార్‌ను ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలపై కొత్తపేట బస్టాండ్ సెంటర్‌లో చిరంజీవి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. వైసిపి నేతల ఘాటు వ్యాఖ్యలకు నిరసనగా చిరంజీవి అభిమానులు ధర్నా నిర్వహించారు. కొడాలి నాని, పేర్ని నాని చిరంజీవికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో విళ్ళ మారుతీ ప్రసాద్, నిమ్మకాయల చిన్నయ్య నాయుడు, చోడపనీడి భాస్కరరావు, చోడపనీడి సూరిబాబు, చోడపనీడి శ్రీను, మోకా శివ, సాదా శ్రీను, ఆనాల మనోజ్ తదితరులున్నారు.

వెదిరేశ్వరంలో గడప గడపకు మన ప్రభుత్వం

విశాలాంధ్ర - రావులపాలెం : కుల, మత, ప్రాంత, పార్టీలకు అతీతంగా అర్హులైన అందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నామని, సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధి చేసుకుంటూ ముందుకు వెళ్తున్నామని ప్రభుత్వ విప్, శాసనసభ్యులు చిర్ల జగ్గిరెడ్డి అన్నారు. రావులపాలెం మండలం వెదిరేశ్వరం గ్రామంలో 4వ రోజు ప్రభుత్వ విప్, శాసనసభ్యులు చిర్ల జగ్గిరెడ్డి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ప్రతీ ఇంటికి వెళ్ళి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో వారికి అందించిన సంక్షేమ పథకాలను వివరించారు. అనంతరం సమస్యలు ఏమైనా ఉంటే వాటిని త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. గ్రామంలోని అంగన్వాడీ సెంటర్‌ను సందర్శించి గర్భిణులకు వైయస్ఆర్ సంపూర్ణ పోషణ కిట్లను అందచేశారు.

సర్పంచ్ చెక్ పవర్ రద్దు

విశాలాంధ్ర - యు కొత్తపల్లి : యు కొత్తపల్లి మండలం కొండేవరం గ్రామపంచాయతీ సర్పంచ్ వేమగిరి చెల్లయమ్మ చెక్ పవర్‌ను రద్దు చేస్తున్నట్లు, జిల్లా పంచాయతీ అధికారి ఆర్.విక్టర్ గురువారం ఆదేశాలు జారీ చేశారు. పంచాయి తీకి సంబంధించిన నిధులు దుర్వినియోగ మైనట్లు అధికారులు గుర్తించారు. ఇటీవల పంచాయతీ నిధులు దుర్వినియోగం అయినట్లు గ్రామస్తులు జిల్లా అధికారులకు ఫిర్యాదు చేయడంతో డిఎల్‌పిఓ పంచాయతీ కార్యాలయంలో విచారణ నిర్వహించారు. తదుపరి పంచాయతీ సర్పంచ్ చెక్ పవర్ రద్దు చేస్తున్నట్లు తెలిపారు.

వార్డు సభ్యుల నామినేషన్ల స్వీకరణ

విశాలాంధ్ర - ఉండ్రాజవరం: మండలంలోని దమ్మెన్ను, కే సావరం గ్రామాలలో వివిధ కారణాల వల్ల ఖాళీ అయిన వార్డు సభ్యుల ఎన్నికలకు గురువారం ఆరు నామినేషన్లు స్వీకరించినట్లు ఎంపీడీవో జీవీఎస్కే రాజు తెలిపారు. దమ్మెన్ను పంచాయతీలో తొమ్మిదవ వార్డుకు సంబంధించి 5, కె సావరం లో 11 వ వార్డుకు ఒక నామినేషన్ దాఖలైనట్లు తెలిపారు.

చిన్నారుల ఆరోగ్య సంరక్షణకు అల్బెండజోల్

కాకినాడ జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా

విశాలాంధ్ర - కాకినాడ : చిన్నారుల ఆరోగ్య సంరక్షణకు, రక్తహీనత సమస్యలు లేకుండా చూసేందుకు అల్బెండజోల్ మాత్ర ఉప యోగపడుతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ కృతికా శుక్లా అన్నారు.

గురువారం కాకినాడ నగరపాలక సంస్థ పరిధిలోని శ్రీనగర్ మున్సిపల్ హైస్కూల్లో కలెక్టర్ కృత్తికా శుక్లా జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమాన్ని ప్రారంభిం చారు. చిన్నారులకు అల్బెండజోల్ మాత్రలు అందించారు. అనంతరం కలెక్టర్ కృత్తికా శుక్లా మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మార్చి, ఆగస్టులో జాతీయ నులిపురుగుల నిర్మూ లన కార్యక్రమాన్ని మిషన్ మోడ్‌లో జిల్లాలో అమలు చేస్తున్నట్లు తెలిపారు. నులిపురుగులు ఉంటే తిన్న ఆహారం సరిగా జీర్ణం కాదని, పోషకాల శోషణ సరిగా జరగదని, ఎదుగుదలకు సమస్యలు ఎదురవుతాయని వివరించారు. అందువల్ల నులిపురుగులను నిర్మూలించేందుకు ఒకటి నుంచి 19 ఏళ్ల పిల్లలందరికీ అల్బెండ జోల్ మాత్రలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. అంగన్వాడీలు, పాఠశాలలు, కళాశాలల్లో గురువారం ఉచితంగా మాత్రలు పంపిణీ చేయడం జరుగుతుందని ఇంకా ఎవరైనా మిగిలిపోతే ఆగస్టు 17వ తేదీన స్పెషల్ డ్రైవ్ కింద ఇంటింటి సర్వే చేసి మాత్రలు పంపిణీ చేయనున్నట్లు వివరించారు. ఈ ప్రక్రియలో ఆశాలు ,ఏఎన్ఎంలు, మెడికల్ ఆఫీసర్లు తదితరులు భాగస్వామ్యం అవుతున్నారని కలెక్టరు కృతికా శుక్లా తెలిపారు. కార్యక్రమంలో డీఎంహెచ్వో డాక్టర్ ఆర్. రమేష్, ఆర్బీఎస్కే సమన్వయకర్త డా. కె. సత్యనారాయణ, ఎంహెచ్వో డాక్టర్ కె.పృథ్వి చరణ్, డిప్యూటీ డీఈవో దేనియల్ రాజు, డెమో ప్రసాద్ రాజు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ, జనసేన నిరసన దీక్ష

విశాలాంధ్ర - కాకినాడ : గ్రామ స్వపరిపాలన లక్ష్యంగా సర్పంచ్‌లు రాజ్యాంగబద్ధంగా ఎన్నికైన వ్యవస్థను నిర్వీర్యం చేస్తున్నందుకు నిరసనగా భారతీయ జనతా పార్టీ, జనసేన సంయుక్త ఆధ్వర్యంలో కాకినాడ ధర్నా చౌక్ వద్ద గురువారం నిరసన దీక్ష చేశారు. జిల్లాకు చెందిన బిజెపి, జనసేన నాయకులు ప్రసంగిస్తూ కేంద్ర ప్రభుత్వం ప్రజల అభివృద్ధి, రాష్ట్ర గ్రామీణ అభివృద్ధి కోసం రాష్ట్ర గ్రామీణ నిధులు ఇవ్వాలనే సంకల్పంతో 30 వేలు కోట్లు ఎన్ఆర్ఈ జిఎస్,14,15 ఆర్థిక సంఘం, జల జీవన్ మిషన్, గ్రామీణ సడక్ యోజన, స్వచ్ఛభారత్ లాంటి వాటికి కేటాయించిన సరిగా ఖర్చు పెట్టకుండా రాష్ట్ర ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్థానిక సంస్థలకు 10,000 కోట్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. నిరసన దీక్షలో బిజెపి జిల్లా అధ్యక్షులు చిలుకూరి రాంకుమార్, జాతీయ పార్టీ కార్యవర్గ సభ్యుడు సోము వీర్రాజు, జనసేన జిల్లా అధ్యక్షుడు కందుల దుర్గేష్, బిజెపి జిల్లా ఇంచార్జ్ కోదూరి లక్ష్మీనారాయణ, పిఏసి కాకినాడ రూరల్ జనసేన కన్వీనర్ పంతం నానాజీ తదితరులు పాల్గొన్నారు.

సీఆర్‌జెడ్ నిబంధనల సవరణలతో ఆక్వాకు మరింత దోహదం

విశాలాంధ్ర - కాకినాడ : కోస్టల్ రెగ్యులేటరీ జోన్ (సిఆర్జెడ్) నిబంధన వల్ల గతంలో కొద్ది పాటి ఇబ్బం దులు ఉండేవని ప్రస్తుతం ఆ నిబంధనలను సవరించడం వల్ల ఆక్వా రంగానికి మరింత దోహద పడుతుందని ఆల్ ఇండియా ష్రింప్ హేచరీస్ అసోసియేషన్ కాకినాడ చాప్టర్ అధ్యక్షుడు సత్తి వీర్రెడ్డి అన్నారు. గురువారం అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానికంగా సమావేశాన్ని ఏర్పాటు చేసి విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా వీర్రెడ్డి మాట్లాడుతూ 2005 సిఆర్జెడ్ నిబంధన ప్రకారం 250 మీటర్ల దూరంలో ఆక్వా పరిశ్రమ ఉండకూడదనే నిబంధనలో ఉండేదని దాన్ని ఇప్పుడు తీసేసారని తెలిపారు. ఈ జోన్లో రొయ్యల సీడ్తోపాటు చేపలు, పీతలు వంటి మత్స్య ఉత్పత్తులకు కూడా చెరువులను తవ్వుకుని సాగు చేసుకోవచ్చనే నిబంధనను తీసుకొచ్చారన్నారు. ఈ విధంగా సుమారు మత్స్య ఉత్పత్తులకు మేలు చేసే 27 నిబంధనలను సవరించి మేలు చేశారన్నారు. ఈ మార్పునకు కృషిచేసిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చెందిన మంత్రిత్వ శాఖలకు, అధికారులకు వీర్రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. అసోసియేషన్ కార్యదర్శి ఎస్.హరినారాయణ మాట్లాడుతూ ఈ 2023వ సంవత్సరంలో మొదట 20టన్నుల నుండి ప్రారంభమై 10వేల టన్నుల ఆక్వా ఉత్పత్తుల స్థాయికి పెరిగిందన్నారు. తద్వారా కేంద్ర ప్రభుత్వానికి విదేశీ మారకం ద్రవ్యం లభించిందని చెప్పారు. ఈ సమావేశంలో ఈసీ సభ్యులు ఎస్ పెదబాబు, పీవీబి కుమార్, ఎం పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

రెవిన్యూ సర్వీసెస్ అసోసియేషన్ అధ్యక్షుడిగా త్రినాధరావు

విశాలాంధ్ర - పిఠాపురం : పిఠాపురం తహసిల్దార్‌గా సేవలు అందిస్తున్న పితాని త్రినాధరావు ఐదోసారి కాకినాడ జిల్లా రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఎన్నిక కావడంతో పట్టణ విఆర్వోలు అభినందించి పూలమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన మీద ఉంచుకున్న నమ్మకాన్ని విశ్వాసాన్ని మరింత దృఢపరుచుకుని తమ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా పలువురు ఉద్యోగులు ఆయనకి అభినందనలు తెలియజేశారు. ఏపీఆర్ఎస్ఏ జిల్లా సెక్రటరీగా మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ వి. వెంకటేశ్వరరావు, స్టేట్ కౌన్సిల్ మెంబర్‌గా డిప్యూటీ తహసీల్దార్ ఎన్. సత్యనారాయణ ఎన్నికయ్యారు.

పంచాయతీ నిధులు దారి మళ్లింపుపై మండిపడ్డ పితాని

విశాలాంధ్ర - ముమ్మిడివరం : గ్రామపంచాయతీలకు కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన ఆర్థిక సంఘం నిధులను రాష్ట్ర ప్రభుత్వం మళ్లించడాన్ని నిరసిస్తూ బిజెపి, జనసేన ఆధ్వర్యంలో అమలాపురంలోనీ జిల్లా కలెక్టరేట్ వద్ద నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ రాష్ట్ర రాజకీయా వ్యవహారాల కమిటీ సభ్యులు ముమ్మిడివరం నియోజకవర్గ ఇన్‌చార్జి పితాని బాలకృష్ణ మాట్లాడుతూ ఒక్క పంచాయతీలే కాకుండా ప్రతి వ్యవస్థను సర్వనాశనం చేసిన వ్యక్తి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని మండిపడ్డారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు, బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

నార్కెడిమిల్లి గ్రామ అభివృద్ధికి చర్యలు

విశాలాంధ్ర - ఆత్రేయపురం : మండలంలోని నార్కెడిమిల్లి గ్రామ అభివృద్ధికి అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు జడ్పిటిసి బోనం సాయిబాబా, సర్పంచ్ పాలా నాగేశ్వరరావు అన్నారు. బుధవారం గ్రామంలోని ఎస్సీ, బీసీ ఏరియాలో జడ్పీ మండల పరిషత్ నిధులు రూ.10 లక్షలతో రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ విప్ జగ్గి రెడ్డి ఆదేశాలతో గ్రామంలో ఎన్నో కార్యక్రమాలు చేశామని, మరిన్ని కార్యక్రమాలు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి పాల చిన్న వెంకటరమణ, నాయకులు యడ్ల శివరామకృష్ణ, కోటిపల్లి వెంకట్రావు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఉచిత కంటి వైద్య శిబిరం

విశాలాంధ్ర - పెద్దాపురం : మండలంలోని జి రాగంపేటలో క్లాప్స్ సంస్థ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరంలో సుమారు 80 మంది వైద్య పరీక్షలు నిర్వహించినట్లు ఆ సంస్థ అధ్యక్షులు లంక పురుషోత్తమదాస్ తెలిపారు. ఈ వైద్య శిబిరాన్ని గ్రామ సర్పంచ్ బుంగా శేఖర్ బాబు ప్రారంభించగా రాజారావు, వైఆర్ మున్నా, శ్యాంసుందర్, మోషే తదితరులు ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించి వైద్య శిబిరంలో సేవలందించారు. 46 మంది కంటి పరీక్షలు 12 మందికి ఆపరేషన్లు. మిగిలిని వారికి ఉచితంగా కళ్లజోళ్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో కిరణ్, సజీవ్ రాజు, జేమ్స్, విమోచనరాజు, తదితరులు పాల్గొన్నారు.

పశ్చిమ బెంగాల్ రాష్ట్ర సీపీఐ కార్యదర్శిని కలిసిన తాటిపాక మధు

విశాలాంధ్ర రాజమహేంద్రవరం సిటీ : పశ్చిమ బెంగాల్ రాష్ట్ర సిపిఐ కార్యదర్శి కామ్రేడ్ బెనర్జీని తూర్పుగోదావరి జిల్లా సిపిఐ కార్యదర్శి తాటిపాక మధు మర్యాద పూర్వకంగా కలిసి కలిశారు. ఈ సందర్భంగా బెనర్జీ మధుతో ఆంధ్ర ప్రదేశ్ రాజకీయాలపై చర్చించారు. ఆంధ్రాలో పార్టీ నిర్వహిస్తున్న కార్యక్రమాలపై అడిగి తెలుసు కున్నారు. పలు అంశాలపై చర్చిస్తూ మధును అభినందించారు. సిపిఐ ఎల్లప్పుడూ ప్రజల పక్షాన పోరాడుతుందని ఆయన అన్నారు.

సంతృప్తికరంగా ఫ్యామిలీ డాక్టర్ సేవలు

కాకినాడ జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా

విశాలాంధ్ర - కాకినాడ : జిల్లాలో ఫ్యామిలీ డాక్టర్ విధానంలో ప్రజలకు సంతృప్తి కరమైన సేవలు అందుతున్నాయని..ఈ కార్యక్రమాన్ని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకు నేలా కేస్ స్టడీలతో జనజాగృతి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ డాక్టర్ కృతికా శుక్లా తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కెఎస్ జవహర్ రెడ్డి, రాష్ట్ర ఉన్నతస్థాయి అధికారులతో కలిసి గురువారం అమరావతి నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు కాకినాడ కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ డా కృతికా శుక్లా వివిధ శాఖల జిల్లాస్థాయి అధికారులతో కలిసి హాజరయ్యారు. ఫ్యామిలీ డాక్టర్ విధానం, సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు, పల్లెలు, పట్టణాల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలు, డా వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ అమలు, ప్రభుత్వ ఆసుపత్రుల్లో డెలివరీలు, స్పందన అర్జీలు తదితరాలపై సీఎస్ జవహర్ రెడ్డి కలెక్టర్లతో సమీక్షించారు. అనంతరం జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా అధికారులతో మాట్లాడుతూ ఫ్యామిలీ డాక్టర్ విధానాన్ని పూర్తిస్థాయిలో వినియోగించుకునే విధంగా ప్రజలకు మరింత అవగాహన కల్పిం చాలని ఇందుకు క్షేత్రస్థాయిలో అధికారులు, సిబ్బందితో సమన్వయం చేసుకోవాలని ఆదేశించారు. హైపర్ టెన్షన్, డయాబెటిస్ తదితరాలతో బాధపడుతున్న వారికి కొనసాగింపు ఆరోగ్య సేవలు సజావుగా అందేలా చూడాలని స్పష్టం చేశారు. సమావేశంలో డీఆర్‌డీఏ పీడీ కె శ్రీరమణి, సీపీవో పి త్రినాథ్, డీఎంహెచ్‌వో డా ఆర్ రమేష్, ఐసీడీఎస్ పీడీ కె ప్రవీణ, డీపీవో ఆర్ విక్టర్, గ్రామీణ నీటి సరఫరా ఎస్ఈ ఎం శ్రీనివాస్ తదితరులు హాజరయ్యారు.

మహిళలకు ఆర్థిక అభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యం

విశాలాంధ్ర - రాజమహేంద్రవరం రూరల్ : మహిళల ఆర్థిక అభివృద్ధి వారి జీవన పురోగతి, అభివృద్ధి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు సహకారంతో మాత్రమే సాధ్యమవు తుందని రాజమండ్రి రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి పేర్కొన్నారు. ప్రతిరోజు ఎండనగా, వాననగా తిరుగుతూ తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు మహిళల కోసం ప్రవేశపెట్టిన మహాశక్తి పథకాలను ప్రతి మహిళకు అర్థమయ్యే విధంగా వివరిస్తూ మహిళలను చైతన్య పరుస్తున్న రూరల్ నియోజకవర్గ మహిళలందరినీ ఆయన పేరుపేరునా ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి మజ్జి పద్మావతి ఆధ్వర్యంలో రాజమండ్రి ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద వినూత్న రీతిలో మహాశక్తి కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో రాజమండ్రి రూరల్ నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు ముత్తాబత్తుల విజయకుమారి, జిల్లా తెలుగు మహిళ అధికార ప్రతినిధి పిల్లా తనూజ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

విశాలాంధ్ర- పెరవలి : గురువారం మండలంలో పలుగ్రామాలలో జరిగిన పలు అభివృద్ధి కార్యక్రమాలలో యంఎల్ఏ శ్రీనివాస్ నాయుడు పాల్గొ న్నారు. కాకరపర్రు గ్రామంలో 2.31కోట్ల రూపాయలతో నిర్మిస్తున్న వాటర్ ట్యాంక్ పైప్ లైన్ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు.అదే గ్రామంలో 66లక్షల రూపాయలతో జరుగుతున్న రోడ్డు పనులను పరిశీలించారు. ఉసులుమర్రు గ్రామంలో పచ్చళ్ళు, పూతరేకులు, విస్తరాకులు తయారు చేసే మహిళలకు వారి వ్యాపారాలు అభివృద్ధి చేయటానికి డ్వాక్రా గ్రూపుల ద్వారా, రాష్ట్ర కేంద్ర పథకాల ద్వారా వారికి అవసరమైన సబ్సిడీతో కూడిన రుణాలను అందించడానికి ఆంధ్రప్రదేశ్ ఖాదీ అండ్ విలేజ్ ఇండస్ట్రీస్, ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు.

చౌదరి రాజకీయంగా మరింత ఎత్తుకు ఎదగాలి

విశాలాంధ్ర-కొవ్వూరు : కొవ్వూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ద్విసభ్య కమిటీ సభ్యులు జొన్నలగడ్డ చౌదరి రాజకీయంగా మరింత ఎత్తుకు ఎదగాలని మాజీ మంత్రి కే ఎస్ జవహర్ ఆకాంక్షించారు. గురువారం చౌదరి జన్మదిన వేడుకలు ఆయన నివాసంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా హాజరైన జవహర్ చౌదరి చేత కేకును కట్ చేయించారు. 1983 నుంచి పార్టీలో క్రియాశీలక పాత్ర వహిస్తున్న చౌదరి పుట్టినరోజు వేడుకలకు కొవ్వూరు నియోజకవర్గం నలుమూలల నుంచి పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు అభిమానులు హాజరై చౌదరికి జన్మదిన శుభాకాంక్షలు అందజేశారు.

విశాలాంధ్ర గోదావరి జిల్లా

కాకినాడ, తూర్పుగోదావరి, కోనసీమ

కలుషిత ఆహారంతో రక్తహీనత

విశాలాంధ్ర - అనపర్తి : చేతులు శుభ్రం చేసుకోకపోవడం, కలుషిత ఆహారం తీసుకోవడం ద్వారా నులి పురుగులు కడుపులోకి చేరి పిల్లల్లో రక్తహీనత ఏర్పడుతుందని ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి అన్నారు. గురువారం స్థానిక గర్ల్స్ హైస్కూల్లో రామవరం పిహెచ్‌సి వైద్య అధికారి మీనాక్షి కుమారి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే సత్తి నులి పురుగు నివారణకు విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ సబ్బెళ్ళ కృష్ణారెడ్డి, వైసిపి నాయకులు సత్తి వెంకటరెడ్డి, మండల విద్యాశాఖ అధికారి సత్తిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి సీఎం సహాయనిధి అందజేత

విశాలాంధ్ర - చాగల్లు : చాగల్లు గ్రామం ఇందిరమ్మ కాలనీకి చెందిన మంగరాయి దుర్గ (35)కు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి 2 లక్షల రూపాయల చెక్కులను రాష్ట్ర హోం మంత్రి, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి తానేటి వనిత అందజేశారు. కొవ్వూరు లోని హోంమంత్రి వారి కార్యాలయంలో గురువారం చెక్కును పంపిణీ చేశారు. గతేడాది జూన్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంలో మంగరాయి దుర్గ భర్త మంగరాయి వెంకటేష్ మరణించారు. వీరికి ఒక కుమార్తె(18), ఒక కుమారుడు (13) ఉన్నారు. బాధిత కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటానని మంత్రి భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా హోం మంత్రి తానేటి వనిత మాట్లాడుతూ... పేద, మధ్య తరగతి కుటుంబాల సంక్షేమం కోసం, ఆపద కాలంలో వారికి అండగా ఉండడం కోసం ప్రభుత్వం ఎంతో కృషి చేస్తోందన్నారు. రాష్ట్రంలో ఎందరో అభాగ్యులకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఆసరాగా నిలుస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు చెల్లింకుల దుర్గా మల్లేశ్వరరావు, లక్కంసాని సూర్య ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

నేటి మొక్కలే రేపటి తరానికి జీవాయువులు

విశాలాంధ్ర - నిడదవోలు : నేటి మొక్కలే రేపటి తరానికి జీవాయువని నిడదవోలు రోటరీక్లబ్ అధ్యక్షులు కీర్తి ఆంజనేయులు అన్నారు. 77 వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్క రించుకుని పర్యావరణ పరిరక్షణ లో భాగంగా స్థానిక విద్యానగర్ లో 77 మొక్కలను నాటారు.ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ వాతావరణంలోని సమతుల్యతను కాపాడటంలో చెట్లు ప్రధాన భూమిక పోషిస్తాయన్నారు.ప్రస్తుత వర్ష కాలంలో ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలన్నారు. రోటరీ డిస్ట్రిక్ట్ ఎక్సన్షన్ చైర్ పర్సన్ గోపిరెడ్డి శ్రీవాస్ ఆర్థిక సహకారంతో రోడ్డుప్రక్కల,ఖాళీ స్థలాల లోను మొక్కలు నాటారు. ఈ కార్యక్రమం లో రోటరీ డిస్ట్రిక్ట్ అసిస్టెంట్ గవర్నర్ పొలదాసు శ్రీనివాసరావు, కామిశెట్టి సత్యనారా యణ, కార్యదర్శి గుంటుపల్లి వేంకట నాగ శివ కుమార్,కోశాధికారి కాళ్ళ రాంబాబు, కమ్యూనిటీసర్వీసెస్ డైరెక్టర్ కేదారిశెట్టి రవికుమార్,రోటరీడిస్ట్రిక్టు ఎక్సటెన్షన్ చైర్ గోపిరెడ్డిశ్రీనివాస్,ఆకుల ముకుందరావు, గోన్నాబత్తుల రామారావు, కొత్తపల్లి నాగేశ్వర రావు, రోటరీ సభ్యులు పాల్గొన్నారు.

నులి పురుగుల నివారణ మందు పంపిణీ

విశాలాంధ్ర - సీతానగరం: జాతీయ నులి పురుగులు నివారణ దినోత్సవం సందర్భంగా మండలంలోని విద్యార్థు లకు గురువారం నులి పురుగుల నివారణ మందు పంపిణీ చేశారు. ఈ కార్య క్రమాన్ని మండల వైద్య అధికారులు డాక్టర్ ఏ వి కె చైతన్య, రాజు అధ్వర్యంలో గుర్రాల జ్యోత్స్న, సేవా దల్ అధ్యక్షుడు డాక్టర్ బాబు, సర్పంచ్ కొండ్రపు ముత్యాలు ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ చైతన్య మాట్లాడుతూ విద్యార్థులలో ఆకలిని పెంచి మంచి ఆరోగ్యంగా ఉంచడం కోసం జాతీయ స్థాయిలో ఈ అల్ బెండజోల్ మాత్రలను 400 గ్రాముల మోతాదులో విద్యార్థులకు అందిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ ఘంటా శ్రీనివాస్, వలవల వెంకటరాజు, ఉప సర్పంచ్ ద్వారపూడి రామకృష్ణ, డాక్టర్ మేఘన, సూపర్వైజర్ మునిష భేగం, ఆశా వర్కర్లు, వైద్య సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఉప ఎన్నికలకు నామినేషన్లు దాఖలు

విశాలాంధ్ర - సీతానగరం: మండలంలో ఎలక్షన్ కమిషన్ ఆదేశాల ప్రకారం ఖాళీగా ఉన్న వార్డులకు ఉప ఎన్నికలకు ఇప్పటికే షెడ్యూల్ విడుదల చేసిన సంగతి తెలిసిందే. దీని ప్రకారం మండలంలో ఎన్నికల నివారణకు చేపడుతున్న నాగాంపల్లి వార్డు 1, రఘుదేవపురం వార్డు 1, రాపాక వార్డు 7లో జరగనున్నాయి. దీనిలో గురువారం రఘుదేవపురం 1, రాపాక 1, నాగంపల్లి 4 నామినేషను దాఖలు అయాయని అధికారులు తెలిపారు. ఈ నామినేషను ఆగస్ట్ 14వ తేదీ మధ్యాహ్నం 3 గంటల వరకు ఉపసంహరణ చేసుకోవచ్చు అని అలగే అదే రోజు 3 గంటలు దాటిన తరువాత పోటీ చేయబోవు అభ్యర్థుల తుది జాబితా విడుదల చేస్తామని అన్నారు. ఆగస్ట్ 19వ తేదీ పోలింగ్ నిర్వహణ అదే రోజు ఓట్ల లెక్కింపు ఉంటుందని అన్నారు.

హత్య కుట్రపై జ్యుడిషియల్ విచారణ చేపట్టాలి

విశాలాంధ్ర-దేవరపల్లి: మాజీ ముఖ్యమంత్రి, టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడుపై జరిగిన హత్య కుట్ర పై జ్యూడిషియల్ ఎంక్వైరీ వేయాలని గోపాలపురం మాజీ ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వర రావు డిమాండ్ చేశారు దేవరపల్లిలో ఆయన క్యాంపు కార్యా లయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం రాక్షస పాలన అరాచక పాలనపై రాష్ట్ర ప్రజలు ఆగ్రహంతో ఉన్నారని అన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రజాస్వామ్య బద్ధంగా వ్యవహరించడం లేదని కేవలం ప్రతిపక్ష నేతలపై అక్రమ కేసులు బనాయి ంచడం, రాజకీయంగా వేధించటం ఆర్థిక మూలాలు దెబ్బతీయటం వంటి కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తున్నారని ముప్పిడి పేర్కొన్నారు. మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు పై జరిగిన హత్య కుట్ర నేరంపై సి.బి.ఐ తో విచారణ చేపట్టాలని ముప్పిడి వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు.

రైతులకు విత్తనాల కిట్లు పంపిణీ



విశాలాంధ్ర-దేవరపల్లి: ఎస్సీ రైతులు వ్యవసాయ రంగంలో కూడా రాణించాలని గోపాలపురం ఎమ్మెల్యే తలారి వెంకట్రావు పేర్కొన్నారు. దేవరపల్లి ఆయన క్యాంపు కార్యాలయంలో గోపాలపురం నియోజక వర్గంలో గల 160 మంది ఎస్సీ మహిళా రైతులకు విత్తనాల కిట్లు ఆయన పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే తలారి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మహిళా రైతులకు అనేక ప్రోత్సాహాలు ప్రకటించారని అన్నారు. మహిళా రైతులు వ్యవసాయ రంగంలో కూడా రాణించి తమ ఆర్థిక పరిస్థితిని మరింత పెంపొందించుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా 160 మంది రైతులకు విత్తనాల సంచులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో దేవరపల్లి ఎంపీపీ కేవీకే దుర్గారావు, జడ్పిటిసి పొట్టి స్వర్ణలత, మాజీ ఏఎంసీ చైర్మన్ నరహరిశెట్టి రాజేంద్ర బాబు, వైసీపీ నేతలు కవల శ్రీనివాస్, కామిశెట్టి దుర్గారావు, మాధవరపు వెంకటేశ్వరరావు, పచ్చ రాంగోపాల్, దుగ్గిన గంగాధరరావు తదితరులు పాల్గొన్నారు.

కోరు మాష్టారు స్మారక ప్రతిభా పురస్కారాలు

విశాలాంధ్ర-భీమడోలు: భీమడోలు గ్రామస్థులకు చిరపరిచయస్తులు కోరుమాష్టారుగా పిలువబడే కీ.శే. కఠారి కోరుకొండ నాగేశ్వర నరసింహమూర్తి మాష్టారు స్మారకంగా "కోరుమాష్టారు స్మారక ప్రతిభా పురస్కారం" పేరిట ఆయన కుమారులు కఠారి పుణ్యమూర్తి, కఠారి సుబ్రహ్మణ్యం భీమడోలు జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులకు గత విద్యా సంవత్సరం పదవతరగతి పబ్లిక్ పరీక్షలలో విశేషప్రతిభ చూపి ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించిన విద్యార్థులకు గురువారం హైస్కూల్ ఆవరణలో విద్యార్థులు, ఉపాధ్యాయుల సమక్షంలో బహుమతులు అందజేశారు. ప్రథమ స్థానం సాధించిన కె.రితికకు రూ.5వేలు, షీల్డ్, ద్వితీయ స్థానం సాధించిన ఎల్. వినూత్నకు రూ.4వేలు, షీల్డు, తృతీయ స్థానం లభించిన వెజ్జు పవన్ కు రూ.3వేలు, షీల్డ్ లను పురస్కారదాతలు అందజేసారు. కోరుమాష్టారు సమకాలీకులు రిటైర్డ్ ఉపాధ్యాయులు సన్నిపల్లి వసంత రావు, ప్రస్తుత ప్రధానోపాధ్యాయులు ఎన్.శ్రీనివాసరావులను నిర్వాహకులు దుశ్శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కఠారి వీరవెంకట సత్యనారాయణ (బాబూరావు), పూజారి రాకేష్ (ఎన్నారై, పాఠశాల పూర్వ విద్యార్థి), పాఠశాల ఉపాధ్యాయులు అహ్మద్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

ఐశ్వర్య ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

అభినందన సభలో ఆదిత్య ప్రిన్సిపాల్ శ్రీనివాసరెడ్డి

విశాలాంధ్ర - తాడేపల్లిగూడెం రూరల్ : చార్టర్డ్ అక్కౌంటెంట్ ఎంట్రన్స్ పరీక్షలో ప్రతిభ చాటిన ఐశ్వర్యను పలువురు అభినందించారు. పెదవెల్లమిల్లికి చెందిన రాయుడు ఐశ్వర్య సిఏ ఎంట్రన్స్ టెస్ట్‌లో అర్హత సాధించింది." గురువారం స్థానిక ఆదిత్య జూనియర్ కళాశాలలో అభినందన సభ జరిగింది. ఈ సందర్భంగా ఆదిత్య కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ సిఏ ఇంటర్ లో ఉత్తీర్ణత సాధించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. కృషి,ఏకాగ్రత, పట్టుదలతో విద్యపై దృష్టి సారిస్తే విజయం సాధ్యమవుతుంది అన్నారు. ది ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంటర్నేషనల్ చార్టర్డ్ ఎకౌంట్ ఆఫ్ ఇండియా ఇటీవల విడుదల చేసిన ఫలితాల్లో రాయుడు ఐశ్వర్య అర్హత సాధించిందన్నారు. ఈ పరీక్షల్లో దేశ వ్యాప్తంగా లక్షా 3వేల 515 మంది పరీక్ష రాయగా అందులో 25వేల మంది మాత్రమే అర్హత సాధించారని తెలిపారు. అనంతరం పడాల గ్రామం లోని జీవన సంధ్య వృద్ధాశ్రమంలో అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐశ్వర్య తల్లిదండ్రులు రాయుడు పాలుకుమార్, మాలతి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అధికారులు ప్రభుత్వానికి మంచి పేరు తేవాలి

విశాలాంధ్ర -కైకలూరు : ప్రభుత్వం నిర్దేశించిన మేరకు ప్రభుత్వ అధికారులు లక్ష్యాలను అధిగమించేందుకు ఒక చక్కటి కార్యాచరణతో ముందుకు వెళ్లి ప్రభుత్వానికి మంచిపేరు తేవాలని కైకలూరు శాసనసభ్యులు దూలం నాగేశ్వరరావు అన్నారు. కైకలూరు రైల్వేస్టేషన్ రోడ్ లోని పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ స్థాయిలోని వివిధ శాఖల అధికారులతో అభివృద్ధి కార్యక్రమాల స్థితిని సమీక్షించారు.ఈసందర్భంగా ఎమెల్యే దూలం నాగేశ్వరరావు మాట్లాడుతూ అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రభుత్వానికి మంచి పేరు తేవాలనిని అన్నారు .ఈ సమావేశంలో పంచాయతీ రాజ్,గ్రామీణాభివృద్ధి, పంచాయతీ రాజ్ ఇంజినీరింగ్ విభాగం, ప్రాజెక్ట్ విభాగం,గృహనిర్మాణం,మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, రెవిన్యూ శాఖల పనితీరును సమీక్షించారు.ఈ కార్యక్రమంలో ఎంపిపిలు అడివి వెంకట కృష్ణమోహన్, పెద్దిరెడ్డి శ్రీరామ దుర్గాప్రసాద్, చందన ఉమామహేశ్వరరావు, పీఆర్ డీఈఈ సురేష్ బాబు,ప్రాజెక్ట్ డీఈఈ రవి కుమార్,హౌసింగ్ డీఈఈ రమణ మూర్తి, ఎంపీడీఓ లు రాంబాబు, రమణ,రమణ బాబు,తాహశీల్దార్ లు శ్రీనివాస్,వంశీ,రాజ్ కుమార్ లు,ఏపీఓ లు శరణ్, దేవానంద రాజు, ఆనంద్, ఏఈ లు పాషా, నాని,ఫణి,శేఖర్,శేషగిరి,ఆర్ఐ లు ప్రసాద్,పద్మరోజా తదితరులు పాల్గొన్నారు.

నులిపురుగుల నివారణ మందుల పంపిణీ

విశాలాంధ్ర -కైకలూరు : విద్యార్థుల బంగారు భవిష్యత్ కోసం వారి చదువుకు ఎటువంటి ఆటంకం కలగకుండా వారిలో ఎటువంటి అనారోగ్యకరమైన లోపాలు లేకుండా ఆరోగ్యవంతంగా ఉంచడం కోసం జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు నులిపురుగుల నివారణ టాబ్లెట్స్ అందించటం ప్రభుత్వం పిల్లల పై తీసుకున్న ప్రత్యేక శ్రద్ధలాగా అనిపిస్తుందని కైకలూరు శాసన సభ్యులు దూలం నాగేశ్వరరావు అన్నారు. కైకలూరు మండలం ఆటపాకలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జాతీయ నులిపురుగుల దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు నులిపురుగుల నివారణ టాబ్లెట్స్ ను అందించు కార్యక్రమంలో పాల్గొని టాబ్లెట్స్ ను విద్యార్థులకు అందించి జాతీయ నులిపురుగుల నిర్మూలన గోడపత్రికను ఆవిష్కరించారు. అనంతరం ట్రిబుల్ఐటి లో ప్రవేశమునకు ఎంపికైన శివాణి, శ్యామల, మహేష్ లకు పూల గుచ్ఛం అందిస్తూ శుభాకాంక్షలు తెలియచేస్తూ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అడవి వెంకట కృష్ణ మోహన్, మండల వ్యవసాయ మార్కెట్ అధ్యక్షురాలు దండే పుష్పలత, సర్పంచ్ దానం మేరీ నవరత్న కుమారి, మండల సర్పంచ్ ల ఫోరమ్ అధ్యక్షులు చెరుకువాడ బలరామరాజు, ఎంపీటీసీ పట్టపు బాలమ్మ, ముక్కెళ్ళ పెద్దిరాజులు, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది, డాక్టర్స్ శంకర్, కిరణ్, ఏఎన్ఎమ్స్, ఆశా వర్కర్లు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

రీ సర్వేను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర-జీలుగుమిల్లి: ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రీసర్వేను రైతులు సద్వినియోగం చేసుకోవాలని జంగారెడ్డిగూడెం రెవిన్యూ డివిజనల్ అధికారి ఎం. ఝాన్సీ రాణి సూచించారు. గురువారం జీలుగుమిల్లి తాసిల్దార్ కార్యాలయంలో మాట్లాడారు. మండలంలోని రెండు స్పందన ఫిర్యాదులు ఉన్నాయని వాటిని త్వరలో పరిష్కరిస్తామని ఆమె అన్నారు. భూములు రీ సర్వే మొదటి విడత అయ్యిందని రెండవ విడత కూడా వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈమెతో పాటు తహసీల్దార్ జి. సుందర్ సింగ్, డిప్యూటీ తహసీల్దార్ సందీప్ గౌడ్, సిబ్బంది పాల్గొన్నారు.

ఆధునిక విద్యాబోధనకు నాంది పలికిన ఉల్లంపర్రు మాంటిస్సోరిస్

విశాలాంధ్ర - పాలకొల్లు: పాలకొల్లు మండలం ఉల్లంపర్రు మాంటిస్సోరిస్ స్కూల్లో నూతనంగా ఏర్పాటు చేసిన 42 కంప్యూటర్లతో ఇంగ్లీష్ లాంగ్వేజ్ ల్యాబ్, బుక్ మ్యాపింగ్ తో వీక్షించేలా డిజిటల్ ఏసి థియేటర్, మాంటిస్సోరి ప్రవేశపెట్టిన యాక్టివిటీ బేస్డ్ లెర్నింగ్ విధానములో ఏసీ యాక్టివిటీ రూమ్, చదువుపై శ్రద్ధ చూపని గుర్తించి వారికి కౌన్సిలింగ్ ద్వారా స్ఫూర్తిని నింపేలా కౌన్సిలింగ్ రూమ్, స్నేహితులతో, తల్లిదండ్రులతో కలిసి పుట్టినరోజు వేడుకలు నిర్వహించుకునేలా బర్త్‌డే సెలబ్రేషన్ హాల్ అత్యాధునిక పద్ధతితో నిర్మించి ఏర్పాటుచేసి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా స్కూల్ అకాడమిక్ డైరెక్టర్ మద్దాల వాసు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి అనర్గళంగా మాట్లాడేందుకు అవసరమైన కమ్యూనికేషన్ స్కిల్స్ పెంపొందించే విదంగా ఇంగ్లీష్ లాంగ్వేజ్ ల్యాబ్ ఏర్పాటు చేసామని తెలిపారు.ప్రిన్సిపాల్ ఎస్.వసంత లక్ష్మి మాట్లాడుతూ ప్రతి తరగతి డిజిటల్ బుక్ మ్యాపింగ్ ద్వారా పాఠ్యాంశం దృశ్య రూపంలో విద్యార్థులు తిలకించడం వల్ల తరగతి గదుల్లో ఉపాధ్యాయులు చెప్పే అంశం అత్యంత విప్లవం గా అర్థం అవుతుందన్నారు.మాజీ శాసనసభ్యులు, స్కూల్ అధ్యక్షులు డాక్టర్ బాబ్జి మాట్లాడుతూ మాంటిస్సోరి ప్రవేశపెట్టిన యాక్టివిటీ బేస్డ్ లెర్నింగ్ ముఖ్య ఉద్దేశ్యం విద్యార్థులకు ప్లేవే మెథడ్ విధానంలో వారికీ విద్యను బోధించడం అని దీని ద్వారా విద్యార్థులు సులభ పద్ధతిలో విద్యను నేర్చుకుంటారన్నారు. ఎమ్మెల్సీ కవురు శ్రీనివాస్ మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా, విద్యారంగంలో వస్తున్న మార్పులను గుర్తిస్తూ ఎంతో వ్యయంతో కుడినప్పటికి ఇంతటి సాహసాన్ని చేసి ఈ, సాహసంతో కూడిన కమ్యునికేషన్ ఇంగ్లీష్ లాంగ్వేజ్ ల్యాబ్ ను ఏర్పాటు చేసిన మద్దాల రాంప్రసాద్ కి, మద్దాల వాసు కి ప్రత్యేక అభినందనలు తెలియజేసారు.

ఇంటింటి సర్వే నూరు శాతం పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి

విశాలాంధ్ర-భీమవరం: ఓటర్ల జాబితా ఇంటింటి సర్వే నూరు శాతం పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్లను రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా ఆదేశించారు. గురువారం అమరావతి నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఓటర్ల ప్రత్యేక సంక్షిప్త సవరణ జాబితా పురోగతిపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా అన్ని జిల్లాల కలెక్టర్లు, జేసీలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ కార్యక్రమానికి స్థానిక కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి, జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.రామ్ సుందర్ రెడ్డి, డిఆర్ ఓ కె.కృష్ణవేణి, ఆర్డీవో దాసిరాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్ కుమార్ మీనా మాట్లాడుతూ ఓటర్ల ప్రత్యేక సంక్షిప్త సవరణ జాబితా కోసం చేపట్టిన ఇంటింటి సర్వే పురోగతిపై జిల్లాల వారీగా కలెక్టర్లను అడిగి తెలుసుకున్నారు. ఫారం 6 కొత్త ఓటర్లకు 18 సంవత్సరాలు నిండిన వారికి ఇవ్వాలని, ఫారం 8 చిరునామా మార్పులు కొరకు ఇవ్వాలన్నారు. ఓటర్లు తొలగింపు సంబంధించి ప్రొసీజర్ ప్రకారం జాగ్రత్తగా చేయాలన్నారు. పలు అంశాలపై జిల్లాలోని అన్ని నియోజకవర్గాల ఈఆర్ ఓలు, ఏఈఆర్ ఓలకు దిశానిర్దేశం చేశారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల కమిషన్ విధి విధానాల మేరకు జిల్లాలో అన్ని కార్యక్రమాలు ప్రణాళికాబద్ధంగా పూర్తి చేస్తున్నామని రాష్ట్ర ఎన్నికల అధికారికి తెలిపారు. ఓటర్ల ప్రత్యేక సంక్షిప్త సవరణ జాబితా 2024ను ఎలాంటి పెండింగ్ లేకుండా ఇంటింటీ సర్వేని వేగవంతం చేస్తున్నామని వివరించారు. జిల్లాలో 5,60,111 కుటుంబాలు ఉన్నాయని, అందులో 2,60,919 కుటుంబాలను ఇంటింటికి బి.యల్.ఓలు వెళ్ళి వేరిఫికేషన్ చేయడం జరిగిందని తెలిపారు. 56,065 కుటుంబాల సర్వే వివరాలను బి యల్ ఓ లు యాప్ లో అప్ లోడు చేయడం జరిగిందని తెలిపారు. 4,464 కొత్త ఓటర్లను గుర్తించి వారి వద్ద నుంచి ఫార్మ్ ను తీసుకున్నట్టు తెలిపారు.10 ఓట్లు ఉన్న 6,276 కుటుంబాల ను గుర్తించి వెరిఫికేషన్ చేసినట్టు తెలిపారు. 100 సంవత్సరాలు పై బడిన 105 మంది ఓటర్లు ను గుర్తించి వెరిఫికేషన్ చేసినట్టు తెలిపారు. .ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఇఆర్వోలుగా నియమితులైన జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జెడ్.వెంకటేశ్వరరావు, డి ఎల్ డి ఓ కెసిహెచ్ అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

మణిపూర్ బాధితులకు అండగా నిలవాలి

విశాలాంధ్ర -భీమవరం: మణిపూర్ మారణకాండలో బాధితులైన గిరిజన క్రైస్తవ కుకీలకు యావత్ ప్రపంచం అండగా నిలవాలని రాజ్ ట్రస్ట్ వ్యవస్థాపకులు గంటా రాజ కుమార్ అన్నారు. మణిపూర్ బాధితులకు సంఘీభావంగా మణిపూర్ లో పర్యటించిన రాజకుమార్ అధ్వర్యంలోని బృందం బాధితులకు నిత్యావసరాలు పంపిణీ చేసింది. ఈ సందర్భంగా ఆయన భీమవరం మీడియాతో నెట్ ఫోన్ లో మాట్లాడుతూ మణిపూర్ ఘటనలు జరగడం దారుణమని ప్రతి ఒక్కరూ బాదితులకు అండగా నిలవాలన్నారు. మణిపూర్ లో భయానక పరిస్థితులు కనిపిస్తున్నాయని, చర్చిలు, గృహాలను తగులపెట్టారని, క్రైస్తవులను ఊచకోత కోశారని, రాష్ట్రంలో శాంతి భద్రతలను ప్రభుత్వం పునరుద్దరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

రాజవరంలో నా మట్టి - నా దేశం

విశాలాంధ్ర - కొయ్యలగూడెం: దేశ రక్షణ కోసం అమరవీరులు చేసిన ప్రాణాలు త్యాగం ఫలితంగానే మనమంతా సంతోషంగా ఉండగలుగుతున్నామని జడ్పిటిసి సభ్యురాలు దాసరి శ్రీలక్ష్మి పేర్కొన్నారు. మండలంలో రాజవరం గ్రామ సచివాలయం వద్ద అమరవీరులకు ఏర్పాటు చేసిన శిలాఫలకాన్ని దాసరి శ్రీలక్ష్మి ప్రారంభించారు. నా మట్టి - నా దేశం, నేల తల్లికి నమస్కారం, వీరులకు వందనం అనే కార్యక్రమాన్ని గ్రామపంచాయతీ సర్పంచ్ ఏలేటి చినతుక్కయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జడ్పిటిసి సభ్యురాలు దాసరి శ్రీ లక్ష్మీ మాట్లాడుతూ నేల తల్లికి మట్టితో తయారుచేసిన ప్రమిదలను వెలిగించి , దేశ రక్షణ కోసం అమరవీరులు చేసిన త్యాగ ఫలాల, ఫలితంగా ప్రతి ఒక్కరూ దీపారాధన నిర్వహించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సిహెచ్ సత్యనారాయణ, వెలుగు సిసి శ్రీనివాస్, వార్డు మెంబర్లు ఆర్ వీరలక్ష్మి, కె నాగలక్ష్మి, వై వెంకటేశ్వరరావు, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

నులిపురుగుల నిర్మూలన మందుల పంపిణీ

విశాలాంధ్ర - వేలేరుపాడు : జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా మండలంలోని కన్నయ్యగుట్ట పాఠశాల లోని విద్యార్థులకు ప్రభుత్వ వైద్యులు గురువారం మందు వేశారు. ఈ సందర్భంగా వైద్యులు గణేష్, మాధురి మాట్లాడుతూ మంచి ఆహారం తీసుకోవడంతో పాటు శుభ్రత పాటించాలన్నారు. చేతులు శుభ్రంగా కడుక్కోవడం అలవాటు చేసుకోవాలని దీంతో కడుపులోకి అనేక రకాల సూక్ష్మజీవులు వెళ్లకుండా ఆపగలుగు తామన్నారు. నులిపురు గులు ఉండటం వలన కడుపు నొప్పితో పాటు ఇతర రోగాల బారిన పడే అవకాశం ఉందని ప్రతి ఒక్కరూ విధిగా మందులు వాడాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కారం నాగేశ్వరరావు, హెచ్ వి దుర్గమ్మ, ఎం ఎల్ ఏ పి యువరాణి, నర్స్ సీత, ఆశ వర్కర్లు కారం కుమారి, సింధూర తదితరులు పాల్గొన్నారు.

సర్పంచ్ ఎన్నికకు నామినేషన్ దాఖలు

విశాలాంధ్ర-జంగారెడ్డిగూడెం : మండలంలోని శ్రీనివాసపురం గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నికకు గురువారం నామినేషన్లు దాఖలయ్యాయి. ఆ గ్రామ సర్పంచ్ యడ్లపల్లి దుర్గారావు అనారోగ్యంతో మృతి చెందడంతో ఇక్కడ ఎన్నిక అనివార్యమైంది. వైఎస్సార్ కాంగ్రెస్ తరపున యడ్లపల్లి దుర్గారావు భార్య యడ్లపల్లి రాధికతో పాటు యడ్లపల్లి సత్యవతి నామినేషన్లు వేశారు. అభ్యర్థులు నామినేషన్ల పత్రాలను ఎన్నికల రిటర్నింగ్ అధికారి డి. సురేష్‌కి అందజేశారు. ఈనెల 11న స్క్రూట్నీ, 14న నామినేషన్ల ఉప సంహరణ, 19న ఎన్నికలు జరుగుతాయని రిటర్నింగ్ అధికారి సురేష్ తెలిపారు.

ఆరు నామినేషన్లు స్వీకరణ

విశాలాంధ్ర -జీలుగుమిల్లి: జీలుగుమిల్లి పంచాయతీలో ఆరో వార్డుకి ఆరు నామినేషన్ పత్రాలు వచ్చాయని ఎన్నికల అధికారి వి రామానుజన్ తెలిపారు. గురువారం జీలుగుమిల్లి పంచాయతీ కార్యాలయంలో ఆఖరి రోజు నామినేషన్ సేకరించారు. సందర్భంగా మాట్లాడుతూ ఆరవ వార్డు వ్యక్తి మరణించడంతో ఎన్నిక అనివార్యమైందన్నారు. దరఖాస్తుల పరిశీలన శుక్రవారం నామినేషన్ ఉపసంహరణ 14వ తేదీ ఎన్నిక 19వ తేదీ ఉదయం ఏడు గంటల నుండి ఒంటిగంట వరకు మధ్యాహ్నం రెండు గంటల నుండి ఓట్ల లెక్కింపు ప్రక్రియ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొర్స పోచమ్మ, వైస్ సర్పంచ్ బొంతు రవితేజ, వైసీపీ నాయకులు బూరుగు ప్రేమ్ కుమార్, కక్కిరాల రాము, చిట్టి బొమ్మ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పామాయిల్ మొక్కల పంపిణీ

విశాలాంధ్ర-ఉంగుటూరు: ఉంగుటూరు మండలం గొల్లగూడెం గ్రామంలో గోద్రెజ్ వారి ఆధ్వర్యంలో గురువారం మెగా ఆయిల్ పామ్ ప్లాంటేషన్ డ్రైవ్ ను ఎమ్మెల్యే పుప్పాల వాసు బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతులకు పామాయిల్ మొక్కలను పంపిణీ చేశారు. ఎంపీపీ గంటా శ్రీలక్ష్మి, జడ్పిటిసి జయ లక్ష్మి, మండల వైసీపీ కన్వీనర్ మరడ మంగారావు, ఏలూరు జిల్లా వైసిపి పంచాయతీ రాజ్ సెల్ అధ్యక్షుడు పుప్పాల గోపి, ఉంగుటూరు మండల సర్పంచ్ ల ఛాంబర్ అధ్యక్షులు పుత్సకాయల విష్ణుమూర్తి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

నులిపురుగుల మాత్రలు పంపిణీ

విశాలాంధ్ర - జగ్గంపేట : మండలంలోని రాజపూడి ప్రాధమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని గ్రామాల్లో 1 నుండి 19 సంవత్సరాల వయసు ఉన్న పిల్లలందరికీ నులి పురుగుల నిర్మూలన మాత్రలు పంపిణీ చేశారు. జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా మాత్ర-400 మిల్లి గ్రాములు వేస్తున్నట్టు రాజపూడి వైద్యురాలు కె. గౌతమి తెలిపారు. ఈ కార్యక్రమాన్ని మల్లిసాల ప్రాధమిక పాఠశాలలో ఎంపిపి అత్తు లూరి నాగబాబు ప్రారంభించారు. జగ్గంపేట గవర్నమెంట్ హైస్కూల్లో పంచాయతీ ఉప సర్పంచ్ బందారు రాజా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ బి. శ్రీదేవి, మండల విద్యాశాఖాధికారి ఆర్. స్వామి, సిడిపిఓయం పూర్ణిమ, హైస్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు టివిఎస్ రంగారావు, అంగన్వాడి సూపర్ వైజర్లు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

12న ధర్నా విజయవంతం చేయండి

విశాలాంధ్ర - తాళ్లపూడి : ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య ఆధ్వర్యంలో ఈనెల 12వతేదీన తూర్పుగోదావరి జిల్లా కేంద్రం రాజమహేంద్రవరం సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద ఉదయం 8 గంటల నుండి రాత్రి 8గంటల వరకు 12 గంటల పాటు నిర్వహించబడే ధర్నాలో ఉపాధ్యాయులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని ఏపీటీఎఫ్ తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు దున్నా దుర్గారావు ఉపాధ్యాయులకు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు గురువారం తాళ్లపూడిలో పత్రికా ప్రకటన విడుదల చేసారు. పాఠశాలలను నిర్వీర్యం చేస్తున్న 117జీ ఓ ను నిలుపుదల చేయాలన్నారు. పాత పెన్షన్ పునరుద్దరించాలని, విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాష్ వైఖరి మార్చుకోవాలన్నారు. జూన్ లో పదోన్నతులు, బదిలీలు పొందిన ఉపాధ్యాయుల జీతాలను వెంటనే చెల్లించాలన్నారు.

యుటిఎఫ్ ఆవిర్భావ దినోత్సవం

విశాలాంధ్ర - చాగల్లు : మండల కేంద్రమైన చాగల్లు ఎంపీపీ అశోక్ నగర్, పాఠశాల యందు యుటీఎఫ్ 50వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ముందుగా యూటీఎఫ్ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులు మాట్లాడుతూ యుటీఎఫ్ ఆవిర్భవించి 50 సంవత్సరాలు అయ్యిందని అప్పటినుండి ఇప్పటివరకు ఎన్నో సమస్యలపై పోరాటాలు చేసి సాధించిన విజయాలు ఎన్నో ఉన్నాయన్నారు. ఎంతోమంది సీనియర్ కార్యకర్తలు త్యాగాలు చేసి సంఘ అభ్యున్నతికి పాటు పడ్డారని కొని యాడారు. ఈ కార్యక్రమంలో బి. రవికుమార్, పిల్లి. శ్రీనివాసమూర్తి, జె .రాజశేఖర్, టి. నారాయణరావు, ఎస్. కె. కరీం, జి. శ్రీ హరి, పి. రవివర్మ, పి. వి .నాగేశ్వరావు, ఎమ్. జి. ఎమ్. షరీఫ్, వై. నాగరాజు, ఎస్. రాజేశ్వరరావు పాల్గొన్నారు.

వ్యవసాయ సాగుపై రైతులతో సమావేశం



విశాలాంధ్ర - గోపాలపురం : పొలంబడిలో భాగస్వామ్య కార్యాచరణ ప్రణాళిక రైతులకు అతి ముఖ్యమైనదని మండల వ్యవసాయ అధికారి బి.రాజరావు తెలిపారు. మేలైన వ్యవసాయ పద్ధతుల ద్వారా వ్యవసాయం సాగుపై రైతులకు భీమోలు గ్రామంలో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా సిబ్బందిని ఐదు గ్రూపులుగా విభజించి పొలంలో ఉన్న మిత్ర పురుగులు మరియు శత్రు పురుగులు ఎన్నెన్ని ఉన్నాయి అనే డేటాను సేకరించారు. దాని ప్రకారం రానున్న వారం రోజుల్లో సస్యరక్షణ కొరకు మందులు వాడాల్సి ఉందా ఎరువులు వేయాల్సి ఉందా నీటి యాజమాన్యం పాటించాలా అనే నిర్ణయాన్ని తీసుకోవడానికి దోహదపడుతుందని తెలిపారు. అనంతరం ఏవో. రాజారావు మాట్లాడుతూ వరి ఊడ్చిన 45 రోజుల వరకు ఏ కారణం చేతనైనను ఆకులు మరియు పిలకలు కోల్పోయినప్పటికీ తొందరపడి రసాయన పురుగుమందులను వినియోగించ వలసిన పనిలేదని సాధారణంగా వరి పొలంలోని మిత్ర పురుగులు ఎప్పటి కప్పుడు పైరుకు హాని చేసే శత్రువులను తింటూ జీవిస్తాయి కాబట్టి సస్యరక్షణ చర్యలు చేపట్టవలసిన పనిలేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వ్యవసాయం సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

వైసీపీని వీడి టీడీపీలో చేరిక

విశాలాంధ్ర - ఆత్రేయపురం : మండల కేంద్రంలో అంకంపాలెం గ్రామంలో ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన ప్రముఖ న్యాయవాది తీట్ల శ్రీనివాస్, వారికి చెందిన మరో 24 కుటుంబాల వారు 80 మంది రాష్ట్ర టీడీపీ ఉపాధ్యక్షులు, నియోజకవర్గ ఇంచార్జీ బండారు సమక్షంలో వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. పార్టీలోనికి చేరినవారికి సత్యానందరావు పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షులు బండారు సత్యానందరావు మాట్లాడుతూ చట్టసభల్లో అత్యున్నత స్థానమైన స్పీకర్ స్థానాన్ని ప్రతిభా భారతి, బాలయోగిలకు కేటాయించి ఎస్సీలను ఉన్నత స్థానంలో కూర్చోబెట్టిన ఖ్యాతి ఒక్క తెలుగుదేశం పార్టీకి చంద్రబాబుకే చెందుతుందని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో ఆత్రేయపురం మండల,అంకంపాలెం గ్రామ టీడీపీ నాయకులు, మహిళలు కార్యకర్తలు పాల్గొన్నారు.

ర్యాగింగ్ నిరోధంపై సదస్సు

విశాలాంధ్ర-ఏలూరు: జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి సి.పురుషోత్తం కుమార్ ఆధ్వర్యంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి. రాజేశ్వరి దుగ్గిరాల లోని సెయింట్ జోసెఫ్ డెంటల్ మెడికల్ కాలేజీలో కాలేజీ యాజమాన్యానికి, ప్రొఫెసర్లకు, సిబ్బందికి ర్యాగింగ్ నిరోధముపై తీసుకోవలసిన చర్యలు పైన సెన్సిటైజేషన్ ప్రోగ్రాం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి రాజేశ్వరి మాట్లాడుతూ కళాశాల సిబ్బంది, ఉపాధ్యాయులు ప్రొఫెసర్లు ఎప్పటికప్పుడు విద్యార్థులను గమనిస్తూ ఉండాలని వారి ప్రవర్తన మానసిక స్థితిని గమనిస్తూ ఉండాలని జూనియర్ విద్యార్థులకు తోటి విద్యార్థుల నుండి ఏమైనా ఒత్తిడి ఉన్నదా తెలుసుకుంటూ ఉండాలన్నారు.సీనియర్ విద్యార్థులు జూనియర్ విద్యార్థులకు మార్గదర్శకంగా ఉండేలాగా శిక్షణ ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ యాంటీ ర్యాగింగ్ కమిటీ మెంబర్స్ కూనా కృష్ణారావు, డాక్టర్ సిహెచ్. వంశీకృష్ణ, ఎల్. వెంకటేశ్వరరావు, మెడికల్ కాలేజీ అడ్మినిస్ట్రేటర్ ఫాదర్ ధర్మరాజు తదితరులు పాల్గొన్నారు.

14 నుంచి జీ తెలుగులో నిండు నూరేళ్ల సావాసం నూతన ధారావాహిక

విశాలాంధ్ర- రాజమండ్రి: ప్రముఖ ఛానల్ జీ తెలుగులో నిండు నూరేళ్ల సావాసం పేరుతో ఆగస్ట్ 14 న నూతన ధారావాహిక ప్రసారం చేయనున్నట్టు ఆ ఛానెల్ ప్రతినిధి చెప్పారు. సోమవారం నుంచి శనివారం వరకు ప్రతిరోజు రాత్రి 7 గంటలకు జీ తెలుగులో సీరియల్ వస్తుందన్నారు.ఇండియన్ ఆర్మీ మేజర్ అమరేంద్ర వర్మ (రిచర్డ్ జోస్), అతని నలుగురు పిల్లల చుట్టూ 'నిండు నూరెళ్ల సావాసం'. కథ ఉంటుందన్నారు. అతని భార్య అరుంధతి (పల్లవి గౌడ) మరణం తరువాత మేజర్ అమర్ పిల్లలతో సహా కొడైకెనాల్ నుండి సికింద్రాబాదుకు చేరిన అమర్, స్నేహితురాలు మనోహరి (మహేశ్వరి) సాయంతో పిల్లల్ని చూసుకుంటాడని, కానీ అరుంధతి మాత్రం తన పిల్లల్ని చూసుకోవడానికి సరైన వ్యక్తి మనోహరి కాదని నమ్మి ఆత్మగా ఆ ఇంట్లోనే ఉంటూ పిల్లల్ని కనిపెట్టుకుంటుందన్నారు.అమర్ జీవితంలోకి ఊహించని విధంగా ఆర్ జే భాగమతి (నిసర్గ గౌడ) వస్తుందని, తన పిల్లలను చూసుకోవడానికి భాగమతే సరైన వ్యక్తి అని అరుధంతి ఎందుకు నమ్ముతుంది? భాగమతి పిల్లలకి ఎలా దగ్గరవుతుంది? భర్త పిల్లలకు కనిపించని అరుంధతి ఆత్మ భాగమతికి మాత్రమే ఎందుకు కనిపిస్తుందో అనేది కథలో తెలుస్తుందన్నారు. ఈ కథ తప్పకుండా ప్రేక్షకుల హృదయాలను హత్తుకుంటుందని నటి పల్లవి గౌడ చెప్పారు.

టొయోటా రూమియన్‌ను విడుదల చేసిన టొయోటా కిర్లోస్కర్ మోటార్

విశాలాంధ్ర-భీమవరం : టయోటా కిర్లోస్కర్ మోటర్ (టీ కే ఎం) సరికొత్త టొయోటా రూమియాన్‌ను విడుదల చేస్తున్నట్లు ప్రకటించింది. ఇది ఆకర్షణీయమైన ప్రీమియం కొత్త ఫ్యామిలీ కార్ అని, సాటిలేని స్థలం, అద్భుతమైన ఇంధన సామర్థ్యంతో గొప్పగా చెప్పుకునే కొత్త కాంపాక్ట్ ఎం పీ వీ గా నిలుస్తుందని టీ కే ఎం బ్రాంచ్ మేనేజర్ తెలిపారు. ఇప్పటికే భారతీయ ఎమ్‌పివి విభాగంలో ముందంజలో ఉన్న ఈ సెవెన్ సీటర్ ఆవిష్కరణ మార్కెట్లో టయోటా ఉనికిని మరింత పెంచుతుందని భావిస్తున్నామన్నరు. బీ ఎం పీ వీ విభాగంలోకి టయోటా ప్రవేశాన్ని సూచిస్తూ, సౌలభ్యం, సౌకర్యం సరికొత్త టయోటా రూమియన్ ప్రతిష్టాత్మకమైన మరియు అనుకూలమైన ఎంపికను అందజేస్తుందన్నారు. ఇది అత్యుత్తమ పనితీరు, అద్భుతమైన ఇంధన సామర్థ్యంతో కూడిన కాంపాక్ట్ ఎం పీ వీ విభాగంలో వినియోగదారుల అభివృద్ధి చెందుతున్న అవసరాలను సముచితంగా తీరుస్తుందన్నారు. పూర్తి సరికొత్త టొయోటా రూమియన్‌లో నియో డ్రైవ్ (ఐ ఎస్ జీ) టెక్నాలజీ ఈ- సీ ఎస్ జీ టెక్నాలజీతో కూడిన శక్తివంతమైన కే సిరీస్ 1.5-లీటర్ పెట్రోల్ ఇంజన్ వుందని చెప్పారు.

త్యాగధనులను స్మరించుకోవాలి

విశాలాంధ్ర- వీరవాసరం: దేశం కోసం ప్రాణాలర్పించిన త్యాగధనులను స్మరించుకుంటూ దేశాభివృద్ధికి యువత నడుం కట్టాలని సర్పంచ్ యర్రంశెట్టి శ్రీనివాస్ అన్నారు. "ఆజాదీ కా అమృత్ మహోత్సవ్" కార్యక్రమాలలో భాగంగా " నా మట్టి .. నా దేశం నేల తల్లికి నమస్కారం.. వీరులకు వందనం " కార్యక్రమాన్ని మండలంలోని బాలేపల్లి పంచాయతీ చెరువు వద్ద గురువారం నిర్వహించారు ఈ సందర్భంగా పంచాయతీ చెరువు దగ్గర నిర్మించిన శిలాఫలకం వద్ద కార్యదర్శి, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, విద్యార్థులు, ఆరోగ్య సిబ్బంది, గ్రామస్తులు ఉపాధ్యాయులచే నా దేశం పట్ల విధులు, భాధ్యతలు కలిగి ఉంటానని పంచ ప్రాణ్ ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో పడవల నాని, విద్యార్థినీ, విద్యార్థులు, గ్రామ పెద్దలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

దేవుడి గుడికి తాళాలు?

విశాలాంధ్ర - కొయ్యలగూడెం: కొయ్యలగూడెం గ్రామంలో తహసీల్దార్ కార్యాలయం పక్కన ఉన్న శ్రీశ్రీశ్రీ వెంకయ్య స్వామి ఆలయానికి గురువారం గ్రామ పెద్దలు తాళాలు వేయడం జరిగింది. వెంకయ్య స్వామి ఆలయానికి చైర్మన్ గ గ్రామానికి చెందిన వైయస్సార్ పార్టీ సీనియర్ నాయకుడిని గ్రామ పెద్దలు ఎన్నుకున్నారు. గురువారం గ్రామ పెద్దలు ఆలయం వద్దకు వెళ్లేసరికి వెంకయ్య స్వామి ఆలయంలో గత 23 సంవత్సరాల నుండి మహిళలు మాత్రమే నిత్య సేవలు చేస్తున్నామని, పెద్దల కు సంబంధం లేదని, మహిళలు అనడంతో గ్రామ పెద్దలకు ఆలయ కమిటీ మహిళలకు ఘర్షణ చోటు చేసుకుంది. వెంకయ్య స్వామి ఆలయానికి వచ్చే ఆదాయాన్ని తప్పుదొవ పట్టిస్తూ, ఆలయ ఆదాయాన్ని దోచుకుంటున్నారని ఒకరి మీద ఒకరు నిందలు వేసుకుంటూ దుర్భాషలాడుకొవడం తో చినుకు చినుకు గాలి వానలా మారింది. గ్రామ పెద్దలు ఆలయానికి తాళాలు వేశారు. పోలీసులు ఆలయం వద్ద జరిగే ఘర్షణలో రంగ ప్రవేశం చేయడంతో మహిళలు గ్రామ పెద్దలు పోలీస్ స్టేషన్ కు వెళ్లారు. వెంకయ్య స్వామి ఆలయాన్ని దేవదాయ ధర్మదాయ శాఖ వారు కలుపుకుంటే ఇటువంటి సంఘటనలు జరగకుండా ఉంటాయని ఆలయానికి వచ్చే భక్తులు, గ్రామస్తులు, పేర్కొంటున్నారు.

పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి



విశాలాంధ్ర - గోకవరం: పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని గోకవరం ఎంపీపీ సుంకర శ్రీవల్లి వీరబాబు డ్రామా పీడి పీ.అచ్యుతాంబ అన్నారు. స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా చేపట్టిన ఆజాదీగా అమృత్ మహోత్సవ్ కార్యక్రమాన్ని మండలంలోని కామరాజుపేట, గంగంపాలెం, గుమ్మళ్ళదొడ్డి గ్రామాల్లో గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా నా భూమి, నా దేశం, నేలతల్లికి నమస్కారం, వీరులకు వందనం కార్యక్రమాన్ని ఎంపీపీ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకుడు సుంకర వీరబాబు, ఎంపీడీఓ కె.పద్మాజ్యోతి, ఈఓపీఆర్డీ రాజేశ్వరరావు, ఏపీఓ అప్పలరాజు, నాయకులు తోలేటి రాంప్రసాద్, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు. తదితరులు పాల్గొన్నారు.

జనం కోసం పవన్ - పవన్ కోసం మనం

విశాలాంధ్ర - కరప : కరప మండలం అరట్లకట్ట గ్రామంలో జనం కోసం పవన్ పవన్ కోసం మనం కార్యక్రమాన్ని గ్రామ జనసేన పార్టీ అధ్యక్షులు బత్తుల సతీష్ ఆధ్వర్యంలో నిర్వహించగా ఈ కార్యక్రమానికి పిఏసి సభ్యులు పంతం నానాజి ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రజల వద్దకు వెళ్లి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నానాజీ మాట్లాడుతూ అరట్లకట్ట గ్రామంలో ప్రజా సమస్యలు పేరుకుపోయాయని తెలిపారు. రెండు వర్గాల మధ్య ఉన్న విభేదాల కారణంగా గ్రామ అభివృద్ధి నిలిచిపోయిందని ప్రజలు చెబుతున్నారని నానాజీ అన్నారు. ఈ కార్యక్రమంలో భోగి రెడ్డి గంగాధర్, భోగి రెడ్డి కొండబాబు, నాని బాబు, శ్రీను, యాళ్ల పండు, రమేష్, తదితర నాయకులు పాల్గొన్నారు.

నీటిని పొదుపుగా వాడుకోవాలి

విశాలాంధ్ర - శంఖవరం : భూగర్భ జలాలు క్షీణించడం వలన నీటి సరఫరా, ప్రజల ఆరోగ్యం పర్యావరణం తీవ్రమైన ప్రమాదంలో పడతాయని తక్కువ నీటి స్థాయిలు సహజ లేదా మానవ కాలుష్య కారకాల యొక్క అధిక సాంద్రతలకు దోహదం చేస్తాయని, నీటిని మరింత సమర్ధవంతంగా ఉపయోగించడం వలన మానవ ఆరోగ్యం మరియు పర్యావరణాన్ని రక్షించడం, సురక్షిత స్థాయిలో సరఫరాలను నిర్వహించడంలో సహాయపడుతుందని జల్ జీవన్ మిషన్ సిబ్బంది తెలిపారు. మండలంలోని వజ్రకూటం గ్రామంలో జల జీవన్ మిషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో సర్పంచ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ నీటిని పొదుపుగా వాడుకోవాలని వృధా చేయరాదని తెలిపారు. అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహించి, స్కూల్ విద్యార్థులకు చేతులు ఏ విధంగా కడుక్కోవాలో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో విద్యా కమిటీ చైర్మన్ కీర్తి వెంకట్రావు, వైకాపా నాయకులు, జలజీవన్ మిషన్ సిబ్బంది వై వెంకట్రావు, రాజ్ కుమార్, అంగన్వాడి సిబ్బంది, ఏఎన్ఎం, ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో ఘనంగా నా భూమి నా దేశం వేడుకలు

విశాలాంధ్ర - ప్రత్తిపాడు : జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఆధ్వర్యంలో నా భూమి నా దేశం, నేల తల్లికి నమస్కరం, వీరులకు వందనం ఆజాద్ కా అమృత్ మహోత్సవం కార్యక్రమం కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం గజ్జనపూడి, రాచపల్లి గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా శిలాఫలకాలు ఏర్పాటు, మాతృ దేశ మట్టికి కృతజ్ఞత తెలుపుట, వసుదకు వందనం, మొక్కలు నాటడం, జెండా వందనం కార్యక్రమం నిర్వహించారు. ప్రతిజ్ఞ కూడా నిర్వహించారు. ఈ కార్యక్రమం సర్పంచులు గోనగాల అప్పలరాజు, సారిపల్లి లోవలక్ష్మ, వైస్ ఎంపీపీ బంకు శ్రీను, ఎంపిటిసి మొల్లి వీరబాబు, హైస్కూల్ విద్య కమిటీ చైర్మన్ బర్ల లోవరాజు, శాలివాహన అభివృద్ధి కమిటీ మెంబర్ అనకాపల్లి నూకరాజు, వైసిపి గ్రామ కన్వీనర్ బర్ల నాగరాజు, బోడపాటి వీర నాగేశ్వరరావు, రాచపల్లి గ్రామ సచివాలయం కన్వీనర్లు వమ్మి రమణ, గోర్లు రాంబాబు, పంచాయతీ కార్యదర్శి బంక శ్రీనివాసరావు, ఉపాధి హామీ సిబ్బంది, డ్వాక్రా యానిమేటర్లు, తదితరులు పాల్గొన్నారు.

రజకుల కమ్యూనిటీ భవనం ప్రారంభం

విశాలాంధ్ర - రావులపాలెం : రావులపాలెం మండలం వెదిరేశ్వరం గ్రామంలో నిర్మించిన రజకుల కమ్యూనిటీ భవనాన్ని ప్రభుత్వ విప్, శాసనసభ్యులు చిర్ల జగ్గిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ నిధుల నుండి మంజూరైన 3 లక్షల రూపాయలు సంఘ సభ్యులకు అందజేశారు.